VC NEWS

# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ గురువారం 19 సెప్టెంబర్ 2024

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 70

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




2లో

**చంద్రయాన్ 4 మిషన్‌కు కేంద్రమంత్రివర్గం ఆమోదం**

## దేశ అభివృద్ధి కోసమే జమిలి ఎన్నికలు



హైదరాబాద్: దేశ అభివృద్ధి కోసమే జమిలి ఎన్నికలని బీజేపీ శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ బుధవారం( సెప్టెంబర్18) ఆమోదం తెలిపిన సందర్భంగా మహేశ్వర్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు.'జమిలితో సమయం, డబ్బు రెండూ ఆదా అవుతాయి. దేశంలో నిత్యం ఏదో ఎన్నికలు జరుగుతున్నాయి. దీంతో దేశ అభివృద్ధికి కొంత ఆటంకం ఏర్పడుతోంది. దేశ అభ్యున్నతి కోసం తీసుకున్న నిర్ణయాలు కొంత మందికి నచ్చవు.జమిలి ఎన్నికలు అమల్లోకి రావడానికి కొంత సమయం పడుతుంది.పార్లమెంట్‌లో జమిలి బిల్లు ప్రవేశ పెడతారు. అప్పుడు అందరికీ మాట్లాడే అవకాశం వస్తుంది.ప్రతిపక్షాలకు ఏదైనా అభ్యంతరం ఉంటే పార్లమెంట్‌లో జరిగే చర్చలో చెప్పొచ్చు'అని మహేశ్వర్‌రెడ్డి అన్నారు.

# పిల్లల భవిష్యత్ కోసం దీర్ఘకాలం పెట్టుబడి

**అమల్లోకి ఎన్‌పీఎస్ వాత్సల్య పథకం ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రారంభం**



**న్యూఢిల్లీ:** పిల్లల కోసం బడ్జెట్‌లో ప్రకటించిన ఎన్‌పీఎస్ వాత్సల్యను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బుధవారం ప్రారంభించారు. పిల్లల భవిష్యత్ కోసం దీర్ఘకాలం పెట్టుబడి పెట్టాలనుకునే వారు ఈ పెన్షన్ ఖాతాను వినియోగించుకోవచ్చు. ఎన్‌పీఎస్ వాత్సల్య ఖాతాను ఆన్‌లైన్‌లో లేదా బ్యాంక్ శాఖను లేదా పోస్టాఫీసులో ప్రారంభించొచ్చు. ఎన్‌పీఎస్ వాత్సల్య ఖాతాలో కనీసం రూ.1000 మదుపు చేయొచ్చు. ఎన్‌పీఎస్ విత్‌డ్రాలకు సంబంధించి మార్గదర్శకాలను రూపొందిస్తున్నారు. భవిష్యత్‌లో మంచి ప్రతిఫలం అందుకోవాలనుకునేవారు ఎన్‌పీఎస్ ఖాతాను ఎంచుకోవచ్చని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. గడిచిన పదేళ్లలో 1.86 కోట్ల మంది ఎంపిక చేసుకున్నారని, వారి మదుపు విలువ రూ.13 లక్షల కోట్లుగా ఉందని పేర్కొన్నారు. ఎన్‌పీఎస్‌లో పెట్టుబడులు ఈక్విటీలో 14 శాతం, కార్పొరేట్ డెట్‌లో 9.1 శాతం, ప్రభుత్వ సెక్యూరిటీల్లో 8.8 శాతం చొప్పున ప్రతిఫలం ఇచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఎన్‌పీఎస్ ఖాతాకు వాత్సల్య అదనం. చిన్నారుల పేరు మీద ఎవరైనా ఖాతా తెరిస్తే వారికి 18 ఏళ్లు వచ్చాక సాధారణ ఖాతాగా మారుతుంది. ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ వంటి బ్యాంకులు ఎన్‌పీఎస్ వాత్సల్య పథకాన్ని ప్రారంభించాయి. పథకం ప్రారంభం సందర్భంగా ఐసీఐసీఐ బ్యాంక్ కొందరు చిన్నారుల పేరు మీద వాత్సల్య ఖాతాలను ప్రారంభించింది. తల్లిదండ్రుల నుంచి వచ్చిన ఫీడ్‌బ్యాక్ ఆధారంగా వాత్సల్య స్కీమ్‌లో ఎప్పటికప్పుడు మార్పులు చేపడతామని ఆర్థిక శాఖ కార్యదర్శి నాగరాజు మద్దిరాల ఈ సందర్భంగా తెలిపారు.



2లో

## మరోమారు కోవిడ్ పంజా

**కొత్త వేరియంట్ గుర్తింపు**



2లో

## జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినేట్ ఓకే

**రామ్‌నాథ్ కోవింద్ కమిటీకి ఆమోదం**

**రానున్న పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు**

## జమిలి ఎన్నికలకు మేం వ్యతిరేకం



ఎంఐఎం నేత అసదుద్దీన్ ప్రకటన

2లో

### కోటి మంది మహిళలను

# కోటీశ్వరులను చేస్తాం



"దళితులు, గిరిజనలు, మహిళలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం బాగుపడినట్లు. ప్రభుత్వ పాఠశాలలను కూడా ఎంతో మెరుగుపరుస్తున్నాం"

- చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఊతం
- ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పరుస్తాం
- మహిళలు, పెట్టుబడిదారులకు ప్రోత్సాహం
- ట్రిలియన్ డాలర్ల ఎకానమీ కోసం కృషి
- స్కిల్ వర్సిటీ ద్వారా యువతకు శిక్షణ
- ఎంఎస్‌ఎంఈ పాలసీ-2024 ఆవిష్కరణలో సిఎం రేవంత్

**హైదరాబాద్:** కాంగ్రెస్ సర్కార్ పార్టీలకతీతంగా అభివృద్ధి ఫలాలను అందజేస్తోం దని సీఎం రేవంత్ పేర్కొన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఊతమిచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతన ఎంఎస్‌ఎంఈ పాలసీ-2024ని బుధవారం ప్రారంభించింది. మాదాపూర్ శిల్పకళా వేదికలో జరిగిన ఈ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు ఎంఎస్‌ఎంఈలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర సంపదను పెంపొందించాలనే ఉద్దేశంతోనే ఎంఎస్‌ఎంఈ పాలసీ-2024 ను ఆవిష్కరించాం. కరోనా తర్వాత ప్రపంచవ్యాప్తంగా చాలా మార్పులు వచ్చాయి.చైనాతో పాటు ఇతర దేశాల్లో పెట్టుబడులు పెట్టాని వ్యాపార వేత్తలు భావిస్తున్నారు.తెలంగాణ వడ్డించిన విస్తరి లాంటిది. పెట్టుబడులకు అనుకూలమైన ప్రాంతం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పెట్టుబడులు పెట్టేందుకు చైనా తర్వాత తెలంగాణానే బెస్ట్ ప్లేస్ అన్నారు.

తెలంగాణకు మరిన్ని పెట్టుబడులు ఆకర్షించేందుకే ఎంఎస్ ఎంఈ పాలసీని తీసుకొచ్చామన్నారు. పరిశ్రమల కోసమే యంగ్ ఇండియా స్కిల్ యూని వర్సిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్కిల్ యూనివర్సిటీ లో పరిశ్రమలకు ఉపయోగపడే కోర్సులు పెడతామన్నారు. తద్వారా గ్రామాల్లో ఉండే యువతకు ఉపాధి కల్పిస్తామన్నారు సీఎం రేవంత్ రెడ్డి . ప్రతియేటా లక్ష మంది ఇంజనీరు బయటకు వస్తున్నారు.. ఇంజనీర్లకు శిక్షణ ఇచ్చి పరిశ్రమలకు ఉపయోగపడేలా చేస్తామ న్నారు. దేశ ఆర్థికస్థితి దెబ్బతిన్న కాలంలో నాటి ప్రధాని పీవీ నరసింహారావు దూరదృష్టితో ఆలోచించారు. పారిశ్రామిక విధానంలో సరళీకృత విధానాలు తీసుకొచ్చి ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టారు. ప్రపంచంతో పోటీ పడేలా విధి విధానాలు రూపొందించారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు మంత్రి శ్రీధర్ బాబు గొప్ప ఆలోచన చేశారు. ఆయనకు నా అభినందనలు. పాలసీ డాక్యుమెంట్ లేకుండా ఏ రాష్ట్రం అభివృద్ధి సాధించదు. అందుకే తాజా పాలసీని ప్రభుత్వం తీసుకొచ్చింది. గత ప్రభుత్వ విధానాలను కొనసాగిస్తూనే... కొత్త పాలసీని ముందుకు తీసుకెళ్తాం. ప్రభుత్వం అనేది నిరంతర ప్రక్రియ.. అభివృద్ధి

- మిగతా 2వ పేజీలో



## కాంగ్రెస్ ఖాతాలో కెసిఆర్ పాలనలో అభివృద్ధి

**గొప్పలు చెప్పకోవడం శోచనీయమన్న హరీష్ రావు**

హైదరాబాద్: కేసీఆర్ పాలనలో ఎంఎస్‌ఎంఈల అభివృద్ధి, భారాస సాధించిన విజయాలను.. కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఖాతాల్లో వేసుకుంటూ గొప్పలు చెప్పుకోవడం శోచనీయమని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు 'ఎక్స్' వేదికగా విమర్శించారు. కేసీఆర్ పాలనలో ఎంఎస్‌ఎంఈలు ఎంతో అభివృద్ధి చెంది దేశానికి ఆదర్శంగా నిలిచాయని తెలిపారు. దేశంలోని చాలా రాష్ట్రాల్లో ఎంఎస్‌ఎంఈలు మూతపడ్డా.. తెలంగాణ రాష్ట్రంలో అనుసరించిన ఐపాస్ లాంటి విధానాలు ఎంఎస్‌ఎంఈలను దృఢంగా నిలిపాయని గుర్తు చేశారు. పెట్టుబడుల్లో 115 శాతం పెరుగుదలతో దేశంలో అగ్రగామిగా నిలవడంతో పాటు, ఉద్యోగాల కల్పనలో రాష్ట్రం 20 శాతం వృద్ధిరేటు సాధించిందని గుర్తు చేశారు. తెలంగాణలో ఎస్సీ, ఎస్టీ మహిళలకు 30 శాతం ఉద్యోగ అవకాశాలు లభించాయని స్పష్టం చేశారు. ఎంఎస్‌ఎంఈ రంగంలో స్థిరమైన వృద్ధి నమోదు చేసి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని చెప్పారు.

కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం భారాస పాలనలో సాధించిన ఘనతను వారి ఖాతాలో వేసుకుంటూ గొప్పలు చెప్పుకొంటోందని విమర్శించారు. ఎంఎస్‌ఎంఈల అభివృద్ధికి చేసిన కృషి, భవిష్యత్తు కార్యాచరణ ఏంటో చెప్పకుండా గత ప్రభుత్వ విజయాలతో కాలం గడపడం శోచనీయమని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు.

## భారాస కుట్రలను నమ్మి భయపడొద్దు



**హైదరాబాద్:** ప్రభుత్వ దవాఖాన్లను నాశనం చేసే కుట్రలను మానుకోవాలని భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హెచ్చరించారు. గాంధీ ఆసుపత్రిపై బురద చల్లి.. అక్కడికి వైద్యం కోసం వచ్చే నిరుపేదల మనోస్థైర్యాన్ని దెబ్బతీయడం బాధాకరమని మండిపడ్డారు. గాంధీ, ఉస్మానియా వంటి ప్రభుత్వ దవాఖానాలను పదేళ్లపాటు నాశనం చేసిన భారాస... ఇప్పుడు ప్రతిపక్షంలో ఉండి కూడా అదే తరహాలో కుట్రలు చేయడం సిగ్గుచేటు అన్నారు. భారాస ప్రభుత్వం నాశనం చేసిన ప్రభుత్వ వైద్య వ్యవస్థను గాడిన పెడుతున్నామని, అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. భారాస కుట్రలను నమ్మి భయపడవద్దని... ధైర్యంగా ఆసుపత్రికి వచ్చి వైద్యం చేయించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

గాంధీ ఆసుపత్రిని నాశనం చేసి పేద రోగులు రాకుండా చేసి కార్పొరేట్ ఆసుపత్రులకు లబ్ధి చేకూర్చాలని కేటీఆర్ కుట్రపన్నుతున్నారని ఆరోపించారు. పేదలకు ఉపయోగపడే ప్రభుత్వ వ్యవస్థలను నాశనం చేయడం మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హితవు పలికారు

### నల్లగొండ బిఆర్ఎస్ కార్యాలయం

# కూల్చేయండి

**అనుమతి లేకుండా నిర్మించడంపై హైకోర్టు ఆగ్రహం**



**హైదరాబాద్:** అనుమతి లేకుండా నిర్మించిన బీఆర్ఎస్ ఆఫీస్‌ను కూల్చేయాలని తెలంగాణ హైకోర్టు అధికారులను ఆదేశించింది. నల్గొండలోని ఆఫీస్‌ను పదిహేను రోజుల్లో నేల మట్టం చేయాలని స్పష్టం చేసింది. నల్గొండలో ఉన్న బీఆర్ఎస్ ఆఫీస్‌ను రెగ్యులరైజ్ చేసేలా అధికారులను ఆదేశించాలన్న పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. అనుమతి తీసుకోకుండా ఆఫీస్ కట్టి... ఇప్పుడు రెగ్యులరైజ్ చేయాలని అడగడం ఏంటని ప్రశ్నించింది. అనుమతులు లేకుండా అక్రమంగా కట్టిన ఆఫీస్‌ను 15 రోజుల్లో కూల్చేయాలని స్పష్టం చేసింది. దీంతోపాటు దానికి అయ్యే ఖర్చును

- మిగతా 2వ పేజీలో



# నల్లగొండ బీఆర్ఎస్ కార్యాలయం కూల్చేయండి

నష్టపరిహారం రూపంలో లక్షరూపాయలను బీఆర్ఎస్ పార్టీ చెల్లించాలని తేల్చి చెప్పింది. నల్గొండలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని 15 రోజుల్లోగా కూలగొట్టాలని హైకోర్టు ఆదేశించింది. పార్టీ కార్యాలయాన్ని రెగ్యులర్ చేసే విధంగా మున్సిపల్ శాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. పార్టీ కార్యాలయం కట్టిన తర్వాత ఏ రకంగా అనుమతిస్తారని హైకోర్టు ఈ పిటిషన్ పై విచారణ సందర్భంగా సూటిగా ప్రశ్నించింది. కట్టకముందు అనుమతి తీసుకోవాలి కానీ కట్టిన తర్వాత ఎలా అనుమతి తీసుకుంటారని హైకోర్టు పిటిషనర్‌ను అడిగింది. 15 రోజుల్లో పార్టీ కార్యాలయాన్ని కూలగొట్టాలని హైకోర్టు ఆదేశించింది. నల్గొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ కూల్చివేతకు గత నెల తాత్కాలికంగా బ్రేక్‌పడింది. ఆగస్టు 11లోగా పార్టీ ఆఫీస్ కూల్చివేయాలని జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులకు డెడ్‌లైన్ పెట్టిన సంగతి తెలిసిందే. అయితే నెల రోజులు అవుతున్నా పార్టీ ఆఫీస్ కూల్చివేతపై అధికారుల నుంచి ఎలాంటి కదలిక లేదు. పార్టీ ఆఫీస్?ను టచ్?చేస్తే అంతుచూస్తామని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్?రెడ్డి సైతంహెచ్చరించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య పార్టీ ఆఫీస్ వివాదం పెద్ద రాజకీయ దుమారం రేపింది.పార్టీ బిల్డింగ్‌కు మున్సిపల్‌పర్మిషన్ లేదని, దాన్ని కూల్చేయాలని డీటీసీపీ కమిటీ సిఫార్సు చేసింది. దీంతో అధికారులు కూడా టెన్షన్ పడ్డారు. చివరకు బీఆర్ఎస్ నాయకత్వం హైకోర్టును ఆశ్రయించింది. రెగ్యులరైజేషన్ పర్మిషన్ లేనందున దీనికి ప్రత్యామ్నాయం మార్గం చూపాలని హైకోర్టు డైరెక్షన్ ఇచ్చిందని మున్సిపల్ కమిషనర్ ముసాక్ అహ్మద్ అప్పట్లో?తెలిపారు. దీంతో అప్పటికి పార్టీ ఆఫీస్ కూల్చివేత ఆగిపోయింది.

## జమిలి ఎన్నికలకు మేం వ్యతిరేకం




హైదరాబాద్: జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికల నిర్వహణకు సంబంధించి మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ రూపొందించిన నివేదికను మంత్రి వర్గం ఆమోదించిన నేపథ్యంలో ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ 'ఎక్స్' వేదికగా స్పందించారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్‌ను పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్టు ప్రకటించారు. ఈ విధానం ఇది ఫెడరలిజాన్ని నాశనం చేస్తుందని ఆరోపించారు.రాజ్యాంగం ప్రాథమిక నిర్మాణంలో భాగమైన ప్రజాస్వామ్యాన్ని ఇది రాజీ చేస్తుందని విమర్శించారు. ప్రధాని మోదీ, అమిత్ షాకు తప్ప.. ఎవరికీ బహుళ ఎన్నికలు సమస్య కాదని పేర్కొన్నారు. ఈ అంశంపై మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. జమిలి ఎన్నికలపై కేంద్ర మంత్రివర్గం ఆమోదం నేపథ్యంలో మనకు ఏకకాల ఎన్నికలు అవసరం కాదని తేల్చిచెప్పారు. తరచుగా ఆవర్తన ఎన్నికలు ప్రజాస్వామ్య జవాబుదారీతనాన్ని మెరుగుపరుస్తాయని ఓవైసీ పేర్కొన్నారు.

## మరోమారు కోవిడ్ పంజా



**న్యూఢిల్లీ:** కోవిడ్ మహమ్మారి ప్రపంచాన్ని ఎంతగా కలవర పెట్టిందో అందరికి తెలిసిందే. ఆ తరవాత ఇప్పుడు మంకీపాక్స్ కూడా కలవర పెడుతోంది. ఈ క్రమంలో కోవడి కొత్త వేరియంట్ మళ్లీ విజృంభిస్తోందన్న వార్త భయపెడుతోంది. కొవిడ్-19కు సంబంధించిన కొత్త వేరియంట్ ఎక్స్ఈసీ రూపంలో ఇప్పటికే యూరప్‌లో అంటు వ్యాధిలా విస్తరిస్తుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ఏడాది జూన్‌లో ఈ ఎక్స్ఈసీ వేరియంట్‌ను తొలి సారి యూరప్‌లో గుర్తించారని తెలిపారు. అనంతరం ఈ వేరియంట్ యూకే, యూఎస్, డెన్మార్క్‌తోపాటు ఇతర దేశాలకు సైతం విస్తరించిందని పేర్కొన్నారు. ఇది రెండు ఒమిక్రాన్ సబ్ వేరియంట్స్ నుంచి ఎక్స్ఈసీ హైబ్రిడ్ రకంగా అవిర్భవించిందని వివరించారు. శీతాకాలంలో ఈ వైరస్ వ్యాప్తి చెందే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో దీనిని ఎదుర్కొనేందుకు వ్యాక్సిన్ లేదా బూస్టర్ డోస్ తీసుకోవాలని వైద్య నిపుణులు సూచించారు. తద్వారా ఆసుపత్రిలో చేరడం కానీ, అనారోగ్యం బారిన పడడం కాని ఉండదని చెప్పారు. ఇప్పటికే 27 దేశాల నుంచి 500 శాంపిల్స్ సేకరించగా.. ఆ నమూనాల్లో ఎక్స్ఈసీ వేరియంట్ గుర్తించినట్లు వెల్లడించారు. డెన్మార్క్, జర్మనీ, యూకే, నెదర్లాండ్స్‌లలో ఈ ఎక్స్ఈసీ బలంగా పెరుగుతుందని వైద్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేశారు. జ్వరం, గొంతు మంట, దగ్గు, వాసన తెలియక పోవడం, ఆకలి లేకపోవడం, ఒంటి నొప్పులు ద్వారా కొత్త రకం కోవిడ్ ఎక్స్ఈసీ లక్షణాలను గుర్తించ వచ్చున్నారు. పరిశ్రుభతను పాటించడంతోపాటు స్వచ్ఛమైన గాలిని పీల్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలకు యూఎస్ సెంటర్స్ ఫర్ డిసీజస్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన (సీడీసీ) ఈ సందర్భంగా సూచించింది.

## జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినేట్ ఓకే



న్యూఢిల్లీ: దేశంలో జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దేశ వ్యాప్తంగా ఒకేసారి ఎన్నికల నిర్వహణకు సంబంధించి మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ రూపొందించిన నివేదికను కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. వచ్చే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. ప్రస్తుత ఎన్డీయే సర్కారు హయాంలోనే జమిలి ఎన్నికలు అమలుచేసి చూపుతామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇటీవల స్పష్టంచేశారు. గతనెల స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రధాని మోదీ ఎర్రకోట నుంచి ప్రసంగిస్తూ జమిలి ఎన్నికల గురించి ప్రస్తావించారు. దేశవ్యాప్తంగా ఏటా ఏదోఒక రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్నాయని, వీటి ప్రభావం దేశ పురోగతిపై పడుతోందని ఆందోళన వ్యక్తంచేశారు. దీనినుంచి బయటపడాలంటే జమిలి ఎన్నికలే పరిష్కారమని అన్నారు. ఈ దిశగా అన్ని రాష్ట్రాలు ముందుకురావాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఎన్డీఏ 3.0 సర్కారులోనే జమిలి ఎన్నికలు అమల్లోకి వస్తాయని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ క్రమంలోనే కోవింద్ కమిటీని వేసి నివేదకి రూపొందించారు. దీనిని ఆధారంగా చేసుకుని కేంద్ర ప్రభుత్వం జమిలీ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీ ఇచ్చిన నివేదికను కేబినెట్ బుధవారం మధ్యాహ్నం ఆమోదించింది. రానున్న శీతాకాల సమావేశాల్లో పార్లమెంటు ఉభయ సభల్లో బిల్లు ప్రవేశపెట్టనుంది. కేంద్ర సర్కార్ వన్ నేషన్ - వన్ ఎలక్షన్ ప్రతిపాదన కోసం రామ్‌నాథ్ కోవింద్ సహా 8 మంది సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది. ఇందులో లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించే అవకాశాలపై కమిటీ సభ్యులతో రామ్‌నాథ్ కోవింద్ చర్చించారు. ఎన్నికలకు సంబంధించి అన్ని పార్టీల అభిప్రాయాలను, రాష్ట్రాల సవాళ్లను కమిటీ పరిశీలించింది. సుదీర్ఘ చర్చోపచర్చల అనంతరం రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. జమిలీ ఎన్నికల ప్రతిపాదన 1980లో వచ్చింది. జస్టిస్ బీపీ జీవన్ రెడ్డి నేతృత్వంలోని లా కమిషన్ మే 1999లో తన 170వ నివేదికలో లోక్‌సభతోపాటు అన్ని రాష్ట్రాల శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు జరగాలని అభిప్రాయపడింది. అందుకు తగినట్లే కేంద్రంలోని బీజేపీ సర్కార్ అధ్యయనానికి కమిటీ వేసి.. అన్ని వర్గాల నుంచి అభిప్రాయాలను తీసుకుంది. అంతా సానుకూలంగా తమ అభిప్రాయాలు వెల్లడించినట్లు సమాచారం. ఇకపోతే జమిలితో తరచూ ఎన్నికల నివారణతో పాటు, దేశంపై అధిక ఖర్చుల భారం తప్పనుంది.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం



విషయంలో ఎలాంటి రాజకీయాలు లేవని రేవంత స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తోంది. మంచి పనులు ఎవరు చేసినా వాటిని కొనసాగిస్తాం. రాష్ట్ర ప్రయోజనానికి విఘాతం కలిగించే అంశాలపై చర్యలు తీసుకునే విషయంలో వెనకాడబోం. ప్రస్తుతం చదివిన చదువుకు, పారిశ్రామిక అవసరాలకు మధ్య అంతరం ఏర్పడింది. అందుకే రాష్ట్రంలోని 65 ఐటీఐలను అధునాతన టెక్నాలజీ సెంటర్లుగా మార్చాం. టాటా ఇనిస్టిట్యూట్‌తో కలిసి వాటిని రూ.2 వేల 400 కోట్లతో ఆధునీకరిస్తున్నాం. పూర్తి అధ్యయనం తరువాత యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసాం. ఇండస్టీ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యం అందించేలా యువతకు శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. యూనివర్సిటీ నిర్వహణకు పారిశ్రామిక వేత్తల నుంచి రూ.300 కోట్ల నుంచి రూ.500 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయబోతున్నాం. వీటిని యూనివర్సిటీ నిర్వహణకు ఖర్చు చేసేలా ప్రభుత్వం విధి విధానాలు ఖరారు చేసింది. ప్రభుత్వం చేస్తున్న ఈ పని రాజకీయ ప్రయోజనాల కోసం కాదు' అని సీఎం పేర్కొన్నారు. రైతన్నలు వ్యవసాయాన్ని వదలవద్దని సీఎం రేవంత్ కోరారు. కాంగ్రెస్ వచ్చాక వ్యవసాయాన్ని పండగ చేసి చూపించినట్లు చెప్పారు. 'రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేసి వ్యవసాయం పండగ అని నిరూపించాం. అయినా వ్యవసాయం ద్వారా వచ్చిన ఆదాయం రైతుల కుటుంబాలకు సరిపోవడంలేదు. తెలంగాణ రైతాంగానికి ఈ వేదికగా విజ్ఞప్తి చేస్తున్నా. వ్యవసాయాన్ని వదలొద్దు.. అగ్రికల్చర్ అనేది మన కల్చర్.. వ్యవసాయం చేసే వాళ్లు వ్యవసాయం చేస్తూనే కుటుంబ సభ్యులను ఉపాధి అవకాశాలవైపు మళ్లించండి. వ్యాపారాల్లో రాణించేలా తీర్చిదిద్దండి. హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయబోతున్నాం. ఫ్యూచర్ సిటీలో లైఫ్ సైన్సెస్, గ్రీన్ ఫార్మా ఏర్పాటు చేస్తాం. మూసీ అంటే మురికి కూపం కాదు. మూసీని మ్యాన్ మేడ్ వండర్‌గా తీర్చిదిద్దుతాం. మా ప్రభుత్వం గత ప్రభుత్వంలా గడీల మధ్య లేదు. ప్రజల కోసమే పని చేసే సర్కారిది. ప్రజలకు ఎప్పుడూ తలుపులు తెరిచే ఉంటాయి. అందరి సలహాలు, సూచనలు స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నాం అని రేవంత్ తెలిపారు. స్వయంసహాయక సంఘాల మహిళలను కోటీశ్వరులను చేసే ప్రయత్నం చేస్తున్నాం. శిల్పారామంలో 3 ఎకరాల స్థలంలో స్వయం సహాయక మహిళల ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం సదుపాయం కల్పిస్తున్నాం. అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో నిర్వహణ మహిళల చేతుల్లోపెట్టాం. మహిళా సంఘాలకే స్కూల్ యూనిఫామ్ కుట్టు పని బాధ్యతలు ఇచ్చాం. యూనిఫామ్ ధరను రూ.25 నుంచి రూ.75 చేసి ఆడబిడ్డలను ఆర్థికంగా ఆదుకుంటున్నాం. ఓ÷ూఓఇలు బలపడితేనే రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి. వాటికి సంపూర్ణంగా సహకరిస్తాం అని రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత తొలిసారి ఎంఎస్ఎంఈల పాలసీని విడుదల చేసినట్లు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు.

ఎంఎస్ఎంఈల పాలసీ విడుదల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాబోయే కాలంలో ఎంఎస్ఎంఈల్లో సాంకేతికతను వాడుకోవాలి. ఎంఎస్ఎంఈలను కాపాడుకోవాలని రాహుల్ గాంధీ కోరారు. ఎక్కువ స్థాయిలో ఉపాధి కల్పిస్తున్న రంగం ఎంఎస్ఎంఈలు. ఈ పరిశ్రమలకు చెందిన 120 మంది ప్రముఖుల నుంచి సలహాలు, సూచనలు తీసుకున్నాం. హైదరాబాద్‌తోపాటు ఇతర జిల్లాలు సమానంగా అభివృద్ధి చెందాలన్నదే మా ప్రభుత్వ విధానం. మన రాష్ట్రం వన్ ట్రిలియన్ ఎకానమీ చేరుకోవాలని సీఎం సంకల్పించారు. పారిశ్రామిక పార్కులను అభివృద్ధి చేస్తాం. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మౌలిక వసతులతో ఎ÷-లాట్ ఫ్యాక్టరీస్ ఏర్పాటు చేస్తాం. కొత్తగా క్లస్టర్లను ఏర్పాటు చేస్తున్నాం. కేంద్రం నుంచి ఆర్థిక సాయం పొందేందుకు సాంప్రదాయ, ప్రత్యామ్నాయం మార్గాలు చూశాం. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఆర్థిక పురోభివృద్ధిలో ఎంతో కీలక పాత్ర పోషిస్తాయి. రాష్ట్రం నుంచి అంతర్జాతీయ స్థాయిలో ఎగుమతులు జరిగేలా అందుబాటులోకి తీసుకొచ్చాం అని తెలిపారు. రాహుల్ గాంధీ ఆలోచనలతోనే ఎంఎస్ఎంఈ నూతన పాలసీ తీసుకొచ్చాం. చాలా రాష్ట్రాల్లో ఎంఎస్ఎంఈలు మూతపడ్డాయి. ఇక్కడ ఇతర రాష్ట్రాలకు విభిన్నంగా రూపొందించారు. ఎంఎస్ఎంఈ పాలసీ రూపొందించిన శ్రీధర్ బాబుకు ధన్యవాదాలు. ఆర్థిక వ్యవస్థ పటిష్టత కోసం ఎంఎస్ఎఈలు కీలకం. దేశ జీడీపీకి, రాష్ట్ర జీడీపీకి ఎంఎస్ఎంఈ ఎంతో తోడ్పడుతుంది. దాదాపు రూ. 80వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు బహుళ జాతి కంపెనీలు ముందుకు వచ్చాయి. భారీ పరిశ్రమలకు ఎంఎస్ఎంఈల నుంచి

పలు ఉత్పత్తులు ఎగుమతి అవుతాయని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు.

# చంద్రయాన్ 4 మిషన్‌కు కేంద్రమంత్రివర్గం ఆమోదం

న్యూఢిలీ: కేంద్ర కేబినెట్ తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. చంద్రయాన్ 3తో భారత్ సక్సెస్ సాధించగా.. ఇదే సిరీస్ లో చంద్రయాన్ 4 మిషన్ కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. చంద్రయాన్ 3తో భారత్ చంద్రుడి దక్షిణ ధృవంపై విజయవంతంగా ల్యాండింగ్ చేసి సంచలన విజయాన్ని నమోదు చేసింది. ఇప్పుడు చంద్రయాన్ 4 మిషన్ ద్వారా చంద్రుడి సౌత్ పోల్ మీద నుంచి శాంపిల్స్ సేకరించి భారత్ కు తీసుకురావడం, చందమామ నుంచి చంద్రయాన్ 3 నుంచి అవసరమైన టెక్నాలజీని సైతం తిరిగి తేవాలని కేంద్ర భావిస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర మంత్రివర్గం బుధవారం నాడు సమావేశమై కీలక నిర్ణయాలు తీసుకుంది. చంద్రుడి మీదకి వెళ్లడంతో పాటు అక్కడి నుంచి భూమికి తిరిగొచ్చేలా టెక్నాలజీని చంద్రయాన్ 4లో అభివృద్ధి చేయాలని కేంద్రం భావిస్తోంది.

ఈ చంద్రయాన్-4 ద్వారా 2040 నాటికి చంద్రునిపై ల్యాండింగ్ కావడంతో పాటు అక్కడి నుంచి శాంపిల్స్ సేకరించి, రక్షితంగా తిరిగి భూమికి తిరిగి రావడం టా÷-గ్గ÷ట్. 2035 నాటికి భారత అంతరిక్ష కేంద్రం ఏర్పాటు చేసేందుకు కేబినెట్ లో చర్చ జరగింది. దాంతో పాటు చంద్రయాన్ 4 మిషన్ ద్వారా 2040 నాటికి చంద్రునిపై ల్యాండింగ్ అయి, అక్కడినుంచి భూమి మీదకి సురక్షితంగా ల్యాండింగ్ కావాలని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. చంద్రయాన్-3 ల్యాండర్ చంద్రుని ఉపరితలంపై దక్షిణ ధృవంపై సురక్షింగా ల్యాండింగ్ అయింది. కొన్ని రోజులపాటు మనకు సిగ్నల్స్ పంపినట్లు ఇస్రో సైంటిస్టులు తెలిపారు. కానీ కొన్నిరోజులకు అక్కడ సూర్యుడు లేకపోవడంతో ల్యాండర్ పనిచేయడం ఆగిపోవడంతో మిషన్ అక్కడితో ఆగిపోయింది. తాజాగా చంద్రయాన్ 4 ద్వారా గత మిషన్ లో చేసిన ప్రయోగాలకు కొనసాగింపుగా.. చంద్రుడి మీద ల్యాండ్ అయి అక్కడి నుంచి ప్రయోగాలకు అవసరమైన శాంపిల్స్ తిరిగి తీసుకువచ్చి సత్తా చాటాలని కేంద్ర మంత్రివర్గం భావిస్తోంది. అంతరిక్ష వాహక నౌకనుఅభివృద్ధి సహా ప్రయోగం బాధ్యతలను ఇస్రో తీసుకుంది. ప్రస్తుతం ఇస్రోలోని పద్ధతుల ద్వారా ప్రాజెక్ట్ సమర్థవంతంగా నిర్వహించాలని, పనులను సైతం ఎప్పటికప్పుడూ పర్యవేక్షిస్తారు. ఆమోదం పొందిన 36 నెలల్లో మిషన్‌ను పూర్తి చేసే దిశగా అడుగులు పడతాయని కేబినెట్ స్పష్టం చేసింది. స్వదేశీ టెక్నాలజీతో చంద్రయాన్ 4 మిషన్ ను రూపొందించి సక్సెస్ చేయాలని కేంద్రం భావిస్తోంది. తద్వారా ఎన్నో రంగాల వారికి దీని వల్ల ఉపాధి దొరకడంతో పాటు భారత ఆర్థిక వ్యవస్థకు సైతం దోహదపడుతుందని ఎ÷-లాన్ చేశారు. చంద్రయాన్-4 మిషన్ కోసం మొత్తం నిధుల రూ. 2104.06 కోట్ల మేర అవసరం. కాగా, చంద్రయాన్ 4 మిషన్ లాంచింగ్ వెహికల్, ఒ÷ఎఓ3 రెండు ప్రయోగ వాహకనౌకల మిషన్లు, స్పెస్ నెట్‌వర్క్ సహకారం, ప్రయోగానికి ముందు చేసే పరీక్షలకు ఖర్చు అవుతుంది.



వీటితోపాటు చంద్రుని ఉపరితలంపై చంద్రయాన్ 4 ల్యాండర్ సాఫ్ట్ ల్యాండింగ్ అయి, అక్కడ మనకు కావాల్సిన శాంపిల్స్ సేకరించి భూమికి సురక్షితంగా తిరిగి రావడం మిషన్ ఉద్దేశం. ఈ మిషన్ ద్వారా చంద్రుడి మీదకు మనుషులను పంపి అధ్యయనం కోసం శాంపిల్స్ సేకరించే అవకాశం ఉంది.

# రెండోరోజు కూడా కొనసాగిన నిమజ్జనం

### బారీగా తరలిచ్చిన వినాయక విగ్రహాలు

### పలు ప్రాంతాల్లో ట్రాఫిక్‌జామ్‌తో ఇక్కట్లు

**హైదరాబాద్:** ట్యాంక్ బండ్ వద్ద గణెళిష్ నిమజ్జనాలు వరుసగా రెండోరోజు బుధవారం కూడా కొనసాగాయి. నిమజ్జనం కోసం వచ్చిన వాహనాలతో ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాల్లో భారీగా వినాయక విగ్రహాలు నిలిచిపోయాయి. బషీర్‌బాగ్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వరకు గణనాథులు నిలిచిపోయాయి. బర్కత్‌పుర ఆర్టీసీ క్రాస్ రోడ్ వరకు వినాయక విగ్రహాలు బారులు తీరాయి. ఈ క్రమంలో సాధారణ ట్రాఫిక్‌ను అనుమతించేందుకు అధికారులు ప్రయత్నించారు. నారాయణగూడ నుంచి ట్యాంక్ బండ్ వైపు వచ్చే గణనాథులను వన్ వేలో అధికారులు అనుమతించారు. ఎన్టీఆర్ మార్గ్, పీపుల్స్ ప్లాజా, ట్యాంక్ బండ్ వద్ద నిమజ్జనాలు జరుగుతున్నాయి. నిమజ్జనం కోసం అర్ధరాత్రి నుంచి వినాయక విగ్రహాలు బారులు తీరాయి. బుధవారం మధ్యాహ్నంలోపు గణెళిష్ నిమజ్జనాలు పూర్తికానున్నాయని పోలీసులు తెలిపారు ఇప్పటివరకు 1లక్ష 3500 గణనాధులు నిమజ్జనం అయ్యాయి. అత్యధికంగా మూసాపేట ఐడియల్ చెరువులో 26,546 గణనాథుల నిమజ్జనం జరిగింది. ట్యాంక్ బండ్, ఎన్టీఆర్ మార్గం వద్ద 4730, నెక్లెస్ రోడ్ 2360, పీపుల్స్ ప్లాజా 5500, అల్వాల్ కొత్తచెరువులో 6221 వినాయకులను అధికారులు నిమజ్జనం చేశారు. గ్రేటర్‌లో మొత్తంలో 71 ప్రాంతాల్లో నిమజ్జనాల కోసం అధికారులు ఏర్పాట్లు చేశారు. మరోవైపు ట్యాంక్ బండ్ వద్ద గణెళిష్ నిమజ్జన కోలాహలం కొనసాగుతోంది. మధ్యాహ్నంలోపు మరో 5 వేల గణెళిష్ విగ్రహాలు నిమజ్జనం కానున్నాయి. సాంకేతిక కారణాలతో పీపుల్స్ వద్ద క్రేన్లు మొరాయిస్తున్న పరిస్థితి. పీవీ మార్గ్, పీపుల్స్ ప్లాజా వద్ద నిమజ్జన పక్రియ ఆలస్యంగా కొనసాగుతోంది. సెక్రెటేరియట్, తెలుగు తల్లి ఫ్లై ఓవర్, టెలిఫోన్ భవన్, లక్డికాపూల్ వరకు నిమజ్జనం కోసం విగ్రహాలు బారులు తీరాయి. జీహెచ్ఎంసీ కార్యాలయం నుంచి జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి నిమజ్జన పక్రియను పరిశీలించారు. బల్దియా కంట్రోల్ రూమ్ ద్వారా ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించారు. గణెళిష్ నిమజ్జనాన్ని మధ్యాహ్నంలోపు పూర్తిచేసేలా బల్దియా టార్గెగా పెట్టుకుంది. సాంకేతిక కారణాలతో మొరాయిస్తున్న క్రేన్ల స్థానంలో తక్షణమే వేరే క్రేన్లను ఏర్పాటు అయ్యేలా చూసారు. అలాగే అత్యాధునికమైన యంత్రాలతో హుస్సేన్ సాగర్ క్లీనింగ్ పనులు మొదలయ్యాయి. దాదాపు 5 వేల మంది పారిశుద్ధ్య కార్మికులతో హుస్సేన్ సాగర్ చుట్టూ జీహెచ్ఎంసీ క్లీనింగ్ పనులు చేపట్టింది. కాగా.. వినాయక నిమజ్జనాలు ఆలస్యం అవుతుండటంతో పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ స్వయంగా రంగంలోకి దిగారు. మోజంజాహి మార్కెట్ వద్దకు సీపీ చేరుకున్నారు. మోజంజాహి కూడలి మూడు మార్గాల్లో భారీగా గణనాథులు బారులు తీరాయి. పోలీస్ అధికారులు గణపతులను వేగంగా నిమజ్జనాలకు పంపుతున్నారు. నిన్న మంగళవారం కావడంతో అర్థరాత్రి దాటిన తర్వాత వినాయకులను నిమజ్జనాలకు భక్తులు తరలిస్తున్నారు.


వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...
TELUGU DAILY NEWS
3
గురువారం 19 సెప్టెంబర్ 2024



# ఘనంగా జెండా బాలాజీ జాతర.

## - ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే.

**వేగుచుక్క న్యూస్:నిజామాబాద్**

జిల్లా కేంద్రంలోని జెండా బాలాజీ ఆలయంలో బుధవారం జాతర శోభాయమానంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఆలయంలో ప్రతిష్ఠించిన జెండాను ముందుగా సిర్నాపల్లి గడిలో ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. అక్కడి నుంచి శోభాయాత్రగా గోల్ హనుమాన్ మీదుగా పూలాంగ్ సమీపంలో ఉన్న స్థలంలో ప్రతిష్ఠించారు. ఈ జెండాను తర్వాత ఆ జెండాను తిరుపతి వరకు తీసుకెళ్లడం ఆనవాయితీగా వస్తోంది.

# బాక్సర్ నిఖత్ జరీను DSP ఉద్యోగం

**వేగుచుక్క న్యూస్, హైదరాబాద్**



ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్ నిఖత్ జరీను రాష్ట్ర ప్రభుత్వం డీఎస్పీ ఉద్యోగం కల్పించింది. ఇందుకు సంబంధించిన నియామక పత్రాన్ని డీజీపీ జితేందర్ బుధవారం ఆమెకు అందించారు. జరీనకు గ్రూప్-1 ఉద్యోగం కల్పిస్తామని సీఎం రేవంత్ గతంలో ప్రకటించిన సంగతి తెలిసిందే. కాగా తన ప్రదర్శనల ద్వారా రాష్ట్రం, దేశానికి గొప్ప పేరు తీసుకొచ్చినందుకు ఆమెకు ఈ ఉద్యోగం ఇచ్చారు. డీఎస్పీ ర్యాంకులోకి నేరుగా ప్రవేశం కల్పించారు.

# ఉత్తమ ఉపాధ్యాయుడు

## డాక్టర్ ఆర్ సుధాకర్ గౌడ్ కు సన్మానం.



**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, సెప్టెంబర్ 18:**

తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ ప్రిన్సిపల్, సహా ఆచార్య డా. ఆర్.సుధాకర్ గౌడ్ ని దోమకొండ మాజీ జెడ్పిటిసి తీగల తిర్మల్ గౌడ్, మాజీ ఏం.పి.పి. జాంగారి గాలి రెడ్డి లు బుధవారం శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గౌరవప్రదమైన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు సౌత్ క్యాంపస్ కి , నిస్వార్థ సేవకుడుకి దక్కడం సంతోషంగా ఉందని అన్నారు. నిరంతరం విద్యార్థుల శ్రేయస్సు కోసం పాటుపడే అధ్యాపకుడికి తెలంగాణ రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డు రావడం, వారిని స్ఫూర్తిగా తీసుకొని మరి కొంతమంది అధ్యాపకులు అదే శైలిలో పయనించాలని ఆకాంక్షించారు. తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ అభివృద్ధిలో ప్రభుత్వ సహకారాలు పూర్తిస్థాయిలో అందేలా చూస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ అంజయ్య డాక్టర్ లలిత, డాక్టర్ యాదాద్రి డాక్టర్ నారాయణ, డాక్టర్ సునీత, డా.సరిత, మరియు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# మార్పుకోసం
# "పిడిఎస్ యు మహోద్యమాలు".




**పిడిఎస్ యు పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఎ. నర్సింలు, రాష్ట్ర నాయకులు ఆల్గొట్ రవీందర్.**

**విద్యార్థి వీరుల "ఆశయాల సాధనకు పోరాడాలని పిలుపు.**

**పిడిఎస్ యు స్వర్ణోత్సవ సభల లోగో ఆవిష్కరణ.**




**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, సెప్టెంబర్ 18:**

గత 50 ఏళ్లుగా సమాజంలో మార్పు కోసం "పిడిఎస్ యు అలుపెరగకుండా మహోద్యమాలు నిర్వహిస్తుందని, విద్యార్థి అమరవీరులు జార్జిరెడ్డి, జంపాల ప్రసాద్, రంగవల్లి ఆశయాల సాధనకు పోరాడాలని పిడిఎస్ యు పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఎ. నర్సింలు, రాష్ట్ర నాయకులు ఆల్గొట్ రవీందర్ లు పిలుపునిచ్చారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యు) యాభై ఏళ్ల స్వర్ణోత్సవ సభల లోగోను పూర్వ, ప్రస్తుత నాయకులు జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం పార్క్ వద్ద బుధవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పిడిఎస్ యు పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఎ. నర్సింలు, రాష్ట్ర నాయకులు ఆల్గొట్ రవీందర్ లు మాట్లాడుతూ, పిడిఎస్ యు 1974 అక్టోబర్ 12, 13 తేదీలలో మొదటి మహాసభను హైదరాబాదులో నిర్వహించుకున్న నాటి నుండి 2024 అక్టోబర్ 12, 13 వరకు 50 వసంతాలు పూర్తి చేసుకోబోతుందన్నారు. ఈ సందర్భంగా యాభై ఏళ్ల పిడిఎస్ యు ఉద్యమ కాలంలో అనేక ఆటుపోట్లు ఎదుర్కొంటూ, చరిత్ర గమనంలో సమాజ మార్పుకొరకు సమరశీల పాత్ర నిర్వహించిందన్నారు. ఈ సందర్భంగా 50 వసంతాల స్వర్ణోత్సవ సభ హైదరాబాద్, ఉస్మానియా యూనివర్సిటీ, ఠాగూర్ ఆడిటోరియంలో ఈ నెల30 న నిర్వహిస్తున్నామన్నారు.
విప్లవోద్యమాల ప్రభావంతో పురుడుపోసుకున్న పిడిఎస్ యు అనేక ఒడిదుడుకులను ఎదుర్కొందని అన్నారు. ఎమర్జెన్సీ సమయంలో ప్రజల గొంతుకగా నిలిచిందన్నారు. విద్యారంగానికే పరిమితం కాకుండా సమాజంలో పెనవేసుకున్న భూస్వామ్య అవశేషాలైన కులం, మతానికి వ్యతిరేకంగా, రైతాంగ, కార్మిక సమస్యలపై, మహిళా హక్కులకై అలుపెరుగని పోరాటం చేసిందన్నారు. సామ్రాజ్యవాద, పెట్టుబడిదారీ విధానాలకు వ్యతిరేకంగా డబ్ల్యూటీఓ, గాట్స్ ఒప్పందాల్లో విద్యను చేర్చి, పేదలకు విద్యను అందని ద్రాక్షాలాగా మార్చే కుట్రలపై పోరాడిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు పరుస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై పోరాటం చేసిందన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో అత్యంత క్రియాశీలంగా పోరాడిందన్నారు. మతోన్మాద దాడులను తిప్పికొడుతూ యూనివర్సిటీల్లో యువతను చైతన్య పరుస్తూ శాస్త్రీయ విద్యాసాధనకై, కామన్ విద్యా విధానానికై నిరంతరం పోరాడుతుందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నూతన విద్యా విధానం 2020 పేరుతో విద్యను కాషాయీకరణ చేయనున్నదని, దీనికి వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. శాస్త్రీయ విద్య లక్ష్యంగా, సమ సమాజమే ధ్యేయంగా ఈ 50 ఏళ్ల పిడిఎస్ యు ఉద్యమ బాటలో అమరులైన విద్యార్థి కిశోరాలు జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, కోలాశంకర్, చేరాలు, రంగవల్లిల ఆశయాల సాధనకు విద్యార్థులు పోరాడాలని అన్నారు. 50 ఏళ్ల ఉద్యమాన్ని సమీక్షించుకొని, భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావడానికి సెప్టెంబర్ 30న ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహిస్తున్న పిడిఎస్ యు 50 వసంతాల స్వర్ణోత్సవ సభను జయప్రదం చేయాలని విద్యార్థులు, మేధావులు, ప్రజలు, ప్రజాస్వామ్యవాదులకు పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే.గణేష్, పూర్వ, ప్రస్తుత విద్యార్థి నాయకులు కోనేరు సాయికుమార్, సీతయ్య, ఎం.సుధాకర్, కే.సంధ్యారాణి, ప్రేమ్ సింగ్, గోవర్ధన్, లింగం, భాస్కర స్వామి, అరవింద్, అజయ్, ప్రగతి, బీక్ సింగ్, ప్రశాంత్, రమేష్, నారాయణ, కిరణ్, నసీర్, తిరుమలేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ వసతి గృహాల పనితీరు మెరుగుపడాలి.





**ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు.**

**హాస్టళ్ల నిర్వహణ తీరుపై సంక్షేమ అధికారులతో సమీక్ష.**

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, సెప్టెంబర్ 18**

: సంక్షేమ వసతి గృహాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల పనితీరు మెరుగుపడేలా సంక్షేమ శాఖల అధికారులు అంకితభావంతో కృషి చేయాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, జిల్లా పాలనాధికారి రాజీవ్ గాంధీ హనుమంతు హితవు పలికారు. విద్యా వ్యవస్థను పటిష్టపర్చడం ద్వారా విద్యార్థులకు చక్కటి భవిష్యత్తును అందించాలన్న ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల నిర్వహణ తీరుతెన్నులపై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో బుధవారం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. హాస్టళ్లలో నెలకొని ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకుని, గడిచిన మూడు సంవత్సరాల నుండి పదవ తరగతి వార్షిక పరీక్షల్లో సాధించిన ఉత్తీర్ణత గురించి ఒక్కో హాస్టల్ వారీగా వివరాలు ఆరా తీశారు. ఇటీవలే జిల్లా ఉన్నతాధికారులు, మండల స్పెషల్ ఆఫీసర్లు తదితరులు హాస్టళ్లను తనిఖీ చేసిన సందర్భంగా గమనించిన లోటుపాట్లను ప్రస్తావిస్తూ, వాటిని చక్కదిద్దుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులకు చక్కటి భవిష్యత్తును అందించాల్సిన గురుతర బాధ్యత సంక్షేమ అధికారులపై ఉందన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉత్తమ ప్రతిభను ప్రదర్శించి మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కించుకునేలా విద్యార్థిని, విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలన్నారు. కేవలం సగటు ఉత్తీర్ణతతోనే సరిపెట్టుకోకుండా, ప్రతి విద్యార్థి మెరిట్ సాధించేలా చొరవ చూపాలని అన్నారు.
సమీక్ష సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార సంస్థల ఫెడరేషన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద, ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, సంక్షేమ శాఖల అధికారులు, ఆర్.సీ.ఓలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

# సిఎంగా నిర్ణయాలు తీసుకనే అధికారం మృగ్యం

**రాజీనామా చేయక తప్పని స్థితిలో కేజ్రీవాల్**

**కొత్త ఎత్తుగడతో ప్రజల్లో ఇమేజ్ కోసం రాజీనామా**

**న్యూఢిల్లీ:** అన్నాహజారేను అడ్డం పెట్టుకుని అవినీతి వ్యతిరేక పోరాటంతో ఉద్భవించిన ఆప్ ఇప్పుడు అవినీత పంకంలో కూరుకు పోయింది. నేతలు జైలుకు వెళ్లారు. కేజ్రీవాల్ సైతం జైలుకు వెళ్లి ఆరు నెలల తరవాత విడుదలయ్యారు. ఇప్పుడు సిఎం పదవికి రాజీనామా చేయడంలో ఎత్తుగడ ఉంది. పరువు కాపాడుకోవడం, ప్రజల్లో సానుభూతి సంపాదించడం కోసం ఇప్పుడు కొత్త జీవితం ప్రారంభించాలి. సుప్రీం తీర్పు మేరకు ముఖ్యమంత్రిగా ఉన్నా సంతకాలు పెట్టడానికి లేదు. అధికారులతో సమీక్షించడానికి లేదు. ఓ రకంగా చెప్పాలంటే సిఎంగా అధికారం చెలయించే వీలులేదు. కండిషన్ బెయిల్ మీద ఉన్నందున ఆ మేరకే నడుచుకోవాలి. అందుకే రాజీనామా చేసి పరపతి సంపాదించాలన్న ఎత్తగతోనే రాజీనామా చయక తప్పని పరిస్థితి. ఈ క్రమంలోనే ఆప్ అధినేత కేజీవ్రాల్ ఢిల్లీ ముఖ్యమంత్రిగా రాజీనామా చేసి, సహచర మంత్రి ఆతిషిని ఆ పీఠంపై తాత్కాలికంగా కూర్చోబెట్టడం వెనక తెలివైన ఎత్తుగడ ఉందని గుర్తించాలి. మద్యం పాలసీ వ్యవహారంలో ఈడీ, సీబీఐ కేసుల నేపథ్యంలో ఆరు మాసాలు జైల్లో ఉన్నారు. సుప్రీం కోర్టు బెయిల్‌పై బయటకు వచ్చారు. కేసు నమోదు అయినప్పుడు గానీ, జైలులో ఉన్నప్పుడుగానీ ముఖ్యమంత్రి పీఠం వదులుకొని, ప్రజాభిమానం పొందేవరకు ఇటు చూడనని అనలేదు. బెయిల్ వచ్చాక మాత్రమే ఆ అగ్నిపరీక్షకు సిద్ధమయ్యారు. ఇప్పుడు ఆయన ముందున్న ఆప్షన్లలో ఇదే మెరుగు. ఎందుకంటే ముఖ్యమంత్రిగా కొనసాగినా సుప్రీం ఆదేశాలు ఆయన అధికారాలకు కత్తెర వేశాయి. ముఖ్యమంత్రి కార్యాలయానికి వెళ్లరాదని, ౹÷ళ్లు కదపరాదని సవాలక్ష ఆంక్షలు. ఒకవైపు లెఫ్టినెంట్ గవర్నర్, రెండో వైపు ఆంక్షల పరిధుల్లో ఆయన చేయగలిగేది తక్కువ. వచ్చే ఎన్నికల్లో చెప్పుకోగలిగేది తక్కువ. పోనీ



అసెంబ్లీ రద్దు చేసి ఎన్నికలకు వెళ్దామంటే అది ఆయన చేతుల్లో లేదు. రద్దు మాత్రం చెయ్యగలడు గానీ ఎన్నికలకు అనుకున్న టైమ్‌లో వెళ్లగలగడం లెఫ్టినెంట్ గవర్నర్ ఇష్టం మీద ఉంటుంది. ఆపై ఎన్నికల కమిషన్ ఇష్టంలో ఉంటుంది. కాబట్టి రాజీనామా చేసి తన భవిష్యత్తును ప్రజల చేతిలో పెట్టారు. కాబట్టి ఆయన్ని అన్యాయం గా బలిపశువు చేశారన్న ఉద్వేగం, ఆయన పదవీ త్యాగం ఎన్నికల వరకూ కొనసాగే వీలుంటుంది. ఈ లోగా ఢిల్లీ ప్రభుత్వ వైఫల్యాలు ఆయన ఖాతాలో పడవు. అదో లాభం. మళ్ళీ ఎన్నికల వేళకి ఆప్ కి మెజారిటీ వచ్చినట్లయితే మళ్లీ చక్రం తిప్పవచ్చు.ఇవన్నీ ఆలోచించేల రాజీనామా చేశారు. ఇకపోతే వారం రోజుల్లోనే తన అధికార నివాసాన్ని ఖాళీ చేయనున్నట్లు ఆప్ వర్గాలు తాజాగా వెల్లడించాయి. దీంతోపాటు అన్ని ప్రభుత్వ సౌకర్యాలను కూడా వదులుకుంటారని తెలిపాయి. ఢిల్లీ ముఖ్యమంత్రి పదవికి కేజీవ్రాల్ రాజీనామా చేసిన విషయం తెలిసిందే. మంగళవారం సాయంత్రం లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాను కలిసి తన రాజీనామా పత్రాన్ని సమర్పించారు. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలను వదులుకోవాలని కేజీ నిర్ణయించుకున్నట్లు తెలిసింది. ఈ మేరకు అధికార నివాసాన్ని వీడిన తర్వాత కేజీ, ఆయన కుటుంబం ఢిల్లీలోనే ఉంటారని ఆప్ రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ తెలిపారు. కేజీవ్రాల్ ఢిల్లీ ప్రజలతోనే ఉంటారని.. వారు ఉండేందుకు తగిన వసతి కోసం అన్వేషణ జరుగుతోందని చెప్పారు. 'అరవింద్ కేజీవ్రాల్ వారం రోజుల్లో తన అధికారిక బంగ్లాను ఖాళీ చేస్తారు. మేము కేజీ భద్రత గురించి ఆందోళన చెందుతున్నాము. ఇప్పుడు ఉన్న ఇల్లు ఆయన భద్రతకు చాలా ముఖ్యమైనది. కానీ ఆయన దాన్ని ఖాళీ చేయాలని నిర్ణయించుకున్నారు' అని సంజయ్ సింగ్ అన్నారు. అరవింద్ కేజీవ్రాల్ అవినీతి పరుడని బీజేపీ ఆరోపిస్తోంది. ఆయన నిజాయితీని ప్రశ్నిస్తూ గత రెండేళ్లుగా కేజీ పరువు తీసేందుకు ప్రయత్నిస్తోంది. మద్యం కేసులో బెయిల్ రావడం దాదాపు అసాధ్యం అనుకున్న సమయంలో.. కేజీక్రి సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది' అని సంజయ్ సింగ్ పేర్కొన్నారు.



# ఆషు రెడ్డి.. లెగ్స్ అందాలతో స్టన్నింగ్



సోషల్ మీడియా ద్వారా మంచి క్రేజ్ అందుకున్న వారిలో ఆషు రెడ్డి ఒకరు. జూనియర్ సమంత అని క్రేజ్ అందుకున్న ఆమె, తన షార్ట్ వీడియోల ద్వారా ఫేమస్ అయ్యింది. ఆషు రెడ్డి తన అందంతోనే కాదు, బోల్డ్ మరియు వినోదాత్మక ప్రదర్శనతో ప్రేక్షకుల మనసులను గెలుచుకుంది. రియాలిటీ షో "బిగ్ బాస్" లో పాల్గొన్న తర్వాత ఆమె పాపులారిటీ అమాంతం పెరిగిపోయింది. అప్పటి నుండి ఆమెకు ఉన్న క్రేజ్ క్రమంగా పెరుగుతూ వచ్చింది.తాజాగా, ఆషు రెడ్డి తనకు ఇష్టమైన డ్రెస్ లో తీసుకున్న ఫోటోలను ఇన్ స్టాగ్రామ్‌లో షేర్ చేయగా, అవి సెకన్లలోనే వైరల్ అయ్యాయి. ఈ కొత్త లుక్స్ లో ఆమె స్లిమ్ మరియు స్టైలిష్ గా కనిపిస్తూ, ఫ్యాన్స్ నుండి పాజిటివ్ రెస్పాన్స్ అందుకుంది. ఫ్యాషన్ సెన్స్‌తో అమ్మడు లెగ్స్ అందాలతో ఆకట్టుకుంటోంది.ఫోటోషూట్‌లో ఆమె డ్రెస్ మరియు లుక్స్‌కు మాత్రమే కాకుండా, తన గ్లామర్ షోకు కూడా ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. పొట్టి డ్రెస్సులో ఉన్న ఆమె లుక్స్, సోషల్ మీడియాలో అందరి దృష్టిని ఆకర్షించాయి. ఫాలోవర్స్ ఆమె లుక్స్ పై ప్రశంసల జల్లు కురిపించారు. ఒక్క ఫోటోతోనే సోషల్ మీడియాలో ట్రెండ్ అవ్వడంతో, ఆమె క్రేజ్ ఏమిటో మరోసారి రుజువు చేసింది.

## కన్నడ చిత్రంలోనూ.. వేధింపులు

### నటి నీతూశెట్టి ఆరోపణలతో కలకలం



మలయాళ చిత్ర పరిశ్రమలో మహిళలు ఎదుర్కొంటున్న వేధింపుల గురించి జస్టిస్ హేమ కమిటీ రూపొందించిన రిపోర్ట్ ఇప్పుడు అన్ని భాషల్లోనూ కలకలం రేపుతోంది. ఈనేపథ్యంలోనే కన్నడ చిత్ర పరిశ్రమలోనూ ఇలాంటి పరిస్థితులే ఉన్నాయని నటి నీతూశెట్టి షాకింగ్ ఆరోపణలు చేశారు. తాజాగా ఓ జాతీయ మీడియాతో మాట్లాడిన ఆమె కొన్ని కీలక విషయాలు బయటపెట్టారు. కన్నడ చిత్రపరిశ్రమలోనూ మహిళలు వేధింపులు ఎదుర్కొన్న సందర్భాలు ఉన్నాయి. వాటిని బయటకు రానివ్వరు. గతంలో ఒక నిర్మాత నాతో ఇబ్బందికరంగా ప్రవర్తించాడు. సినిమా చర్చలో భాగంగా ఆయన్ని కలిశాను. సినిమా గురించి పక్కన పెట్టి హాలీడే కోసం తనతో గోవాకు రమ్మని పిలిచాడు అని నీతూశెట్టి ఆరోపించారు. 'కన్నడ చిత్ర పరిశ్రమలో నటించిన ఏ నటినైనా అడగండి. వాళ్ల దగ్గర చెప్పడానికి తప్పకుండా ఒక వేధింపుల కథ ఉంటుంది' అని మరో నటి ఆరోపించారు. అయితే తాను ఎవరి వల్ల ఇబ్బందులు ఎదుర్కొన్నది చెప్పాలనుకోవడం లేదన్నారు. జస్టిస్ హేమ కమిటీ వంటి కమిటీలు అన్నిచోట్లా ఉండాలని, అప్పుడే ఎన్నో విషయాలు వెలుగులోకి వస్తాయని ఆమె వివరించారు. దాదాపు ఏడేళ్లపాటు శ్రమించి జస్టిస్ హేమ కమిటీ ఈ నివేదికను సిద్ధం చేసింది. మలయాళ సినీ పరిశ్రమలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, వర్కింగ్ కండిషన్లు, రెమ్యూనరేషన్, సాంకేతిక రంగంలో మహిళల భాగస్వామ్యం తదితర అంశాలను అధ్యయనం చేసిన కమిటీ.. కాస్టింగ్ కౌచ్ మొదలు వివక్ష వరకు మాలీవుడ్‌లో మహిళలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంది. ఈ నివేదికలో వెల్లడించిన పలు అంశాలు అంతటా తీవ్ర చర్చకు దారి తీశాయి. ఈనేపథ్యంలోనే నటీమణులకు ఎలాంటి సమస్యలు ఉన్నాయనే అంశాలు తెలుసుకోవడంపై పలు చిత్ర పరిశ్రమలు దృష్టిపెట్టాయి. ఇటీవల కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ ఆ పరిశ్రమకు చెందిన తారలతో సమావేశం నిర్వహించి వారికి ఎలాంటి పరిస్థితులు ఉన్నాయనే విషయాన్ని అడిగి తెలుసుకుంది.



# దేవర.. రామాయణం స్ఫూర్తితో తీసారేమో

### ట్రైలర్ చూసి అంచనా వేసిన రచయిత పరుచూరి



ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'దేవర' భారీ అంచనాల మధ్య దసరా కానుకగా 27న ప్రపంచవ్యాప్తంగా అది ప్రేక్షకుల ముందుకురానుంది. ఇటీవల విడుదలైన దీని ట్రైలర్ మంచి ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంది. తాజాగా ఈ ట్రైలర్‌పై ప్రముఖ రచయిత పరుచూరి గోపాలకృష్ణ మాట్లాడారు. 'దేవర' టీమ్‌కు శుభాకాంక్షలు చెబుతూ ప్రత్యేక వీడియో విడుదల చేశారు. 'రావణాసురుడి కోసం రాముడు సముద్రాన్ని దాటిన ఘట్టాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఇందులో కొన్ని సన్నివేశాలు రూపొందించారేమో అని అనిపించింది. రాముడు సముద్రాన్ని దాటినట్లు 'దేవర'లోనూ ఎన్టీఆర్ పడవపై నిల్చొని సముద్రాన్ని దాటుతున్నట్లు చూపించారు. సముద్ర తీరప్రాంతం నేపథ్యంలో ఇది రానుంది. ఇందులో మా చిన్నరామయ్య (ఎన్టీఆర్) పాత్రలో గమ్మత్తులు ఉన్నట్లు అర్థమవుతోంది. దేవర, భైరవగా కనిపించ నున్నాడు. దేవర అంటే హీరో అని అర్థమవుతోంది. మరి భైరవ విలన్ వైపు ఉంటాడేమో అనిపించింది. అలానే హీరోయిన్‌తో సరదాగా, అమాయకత్వంగా మాట్లాడడం చూస్తే.. కొరటాల శివ తన స్క్రీన్‌ప్లేతో ప్రేక్షకుల ఆలోచనలతో ఆడుకోవడం ఖాయం అనిపిస్తుంది. 'రక్తంతో సముద్రం ఎరుపెక్కే కథ..' అని అన్నారు. అంటే సముద్రంలోనే యుద్ధం జరుగుతుందని ఓ డైలాగుతో చెప్పారు. 'మనిషికి బతికేంత ధైర్యం చాలు.. చంపేంత కాదు' అని డైలాగ్ ఉంది. ఈ డైలాగుతో ఎన్నో ఆలోచనలు కలిగించారు. 'దేవరని చంపాలంటే సరైన సమయమే కాదు.. సరైన ఆయుధమూ దొరకాలి' అన్నారు. రామాయణంలోనూ రాముడు ఎన్నో బాణాలు ఉపయోగించాడు. అలానే ఇందులోనూ ఎన్నో ఆయుధాలు ఉపయోగించినట్లు తెలుస్తోంది. ఇందులోని ప్రతీ అంశం రామాయణాన్ని పోలి ఉంటుందనిపిస్తుంది' అని పరుచూరి గోపాలకృష్ణ అన్నారు 'దేవర' సూపర్ హిట్ అవ్వాలని ఆయన కోరుకున్నారు.

## పూనం కౌర్ ఆరోపణలపై ఫిలిం చాంబర్ స్పదంన

నేరుగా లేదా..మెయిల్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచన

గత రెండు రోజులుగా జానీ మాస్టర్ వివాదం రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ హాట్ టాపిక్‌గా మారింది. టాలీవుడ్ లైంగిక వేధింపుల పరిష్కార ప్యానెల్ విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి జానీ మాస్టర్ మీద ఆరోపణలు రాగానే వివాదం తేలే వరకు అతన్ని డాన్సర్ అసోసియేషన్ అధ్యక్ష పదవి నుంచి తప్పించాలని ఫెడరేషన్‌ను ఆదేశించామని అన్నారు. తాజాగా.. ఫిలిం ఛాంబర్ సెక్రటరీ దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ.. మహిళల భద్రత విషయంలో టాలీవుడ్ మిగతా చిత్ర పరిశ్రమల కంటే ఎంతో ముందుందని, వర్క్ ప్లేస్ లో అమ్మాయిలకు వేధింపులు ఉంటే ఖచ్చితంగా ఎంత పెద్దవారినైనా మేము విచారిస్తాం అన్నారు. పూనమ్ కౌర్ కమిటీలో రిపోర్ట్ చేయకుండా.. సోషల్ మీడియాలో పోస్టులు పెడితే ఉపయోగం లేదని, వచ్చి ఫిర్యాదు చేయాలన్నారు. ఎవరికి ఎంత ఇన్ ఫ్లూయెన్స్ ఉన్నా.. కమిటీ విచారణ మాత్రం న్యాయబద్ధంగా జరుగుతుందన్నారు. ప్రభుత్వ తరపునుంచి గైడ్ లైన్స్ వస్తే కమిటీకి మరింత బలం చేకూరుతుందన్నారు. ఇదిలాఉండగా.. లైంగిక వేధింపులు ఎదుర్కొన్న వారు,ఎదుర్కొంటున్న వారు టీఎఫ్‌సీసీకి ఎనీ టైం ఫిర్యాదు చేయాలని ఒక ప్రకటనలో పేర్కొంది. హైదరాబాద్ తెలుగు ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఆఫీసు వద్ద ఉదయం 6గంటల నుండి రాత్రి 8 గంటల వరకు కంప్లైంట్ బాక్స్ అందుబాటులో ఉంటుందని పేర్కొంది. తెలుగు ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్, డి.రామానాయుడు బిల్డింగ్ కాంప్లెక్స్, ఫిల్మ్‌నగర్, జూబ్లీహిల్స్, హైదరాబాద్ - 500096 చిరునామాకు పోస్టుద్వారా అయినా ఫిర్యాదు చేయవచ్చుని తెలిపింది. ఫోన్ నంబరు : 98499 72280కు ఫిర్యాదు ఇవ్వొచ్చని విజ్ఞప్తి చేసింది.

## స్టన్నింగ్ దిశాపటానీ నెవ్వర్ బిఫోర్ లుక్!



ప్రతిసారీ ఏదో ఒక కొత్తదనంతో ఆకట్టుకోవడం దిశా పటానీకే చెల్లింది. ఇంతకుముందు సీకే బ్రాండ్ ప్రచారకర్తగా రకరకాల డిజైనర్ లుక్స్ తో మతులు చెడగొట్టిన దిశా ఇప్పుడు మరో వాణిజ్య ప్రకటన కోసం ఇచ్చిన ఫోజులు గుండెల్లో గుబులు పుట్టిస్తున్నాయి. దిశా అన్నివేళలా లుక్స్ పరంగా సంథింగ్ స్పెషల్ అందించాలని తపిస్తుంది. ఈసారి కూడా ఈ భామ ట్రెండీ లుక్ తో కట్టి పడేసింది. ఇటీవల జైపూర్‌లోని సిటీ ప్యాలెస్‌లో జరిగిన పోలో అస్న్ ఈవెంట్‌లో రూపొందించిన ప్రకటన కోసం దిశా ఇలా సరికొత్త లుక్ లో ప్రత్యక్షమైంది అద్భుతమైన మెరూన్ కలర్ మోనోక్రోమ్ దుస్తుల్లో దిశా ఈ వెన్యూ వద్ద మ్యాజిక్‌ను సృష్టించింది. దిశా ఫిగర్-గ్రేజింగ్ ఫిట్ అవతార్ కి తగ్గట్టు మెరూన్ కలర్ నెక్‌లైన్ బాడీసూట్ తో రియల్ స్టన్నర్ గా నిలిచింది. ఈ లుక్ చూశాక.. దిశా పటానీ పార్టీ గర్ల్ స్టైల్ ఆకట్టుకుందని అభిమానులు వ్యాఖ్యానిస్తున్నారు. ఇటీవలి కాలంలో యువతరాన్ని హీటెక్కించిన ది బెస్ట్ లుక్ ఇది అంటూ ప్రశంసలు కురుస్తున్నాయి.కెరీర్ మ్యాటర్ కి వస్తే... ఇటీవలే %-%కల్కి 2989 ఏడి%-%లో నటించింది. ప్రభాస్ మూవీతో పాన్ ఇండియా విజయం దక్కించుకుంది. టాలీవుడ్ స్టార్ ప్రభాస్ ఈ భామకు కెరీర్ బెస్ట్ విజయాన్ని అందించాడు.

## దేవరలో ఆయుధపూజ సాంగ్




గ్లోబర్ స్టార్ జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న చిత్రం దేవర కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం రెండు పార్టులుగా రానుండగా.. దేవర పార్టు 1 సెప్టెంబర్ 27న థియేటర్లలో ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కాబోతుంది.విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో మ్యూజిక్ ప్రమోషన్స్‌లో భాగంగా విడుదల చేసిన ఫియర్ సాంగ్, చుట్టమల్లె పాటలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. ఇక సినిమాకే హైలెట్‌గా నిలువబోయే ఆయుధ పూజ సాంగ్ లుక్ విడుదల చేశారు. ఈ ఆయుధ పూజ సాంగ్‌ను గురువారం ఉదయం 11:07 గంటలకు లాంచ్ చేస్తున్నట్టు ప్రకటించారు. తారక్ దేవరగా ఆయుధాలతో పోరాటం నేపథ్యంలో పాట ఉండబోతున్నట్టు హింట్ ఇస్తున్నాడు కొరటాల శివ. దేవర ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న తారక్ టీం చెన్నైలో సందడి చేసింది. రిలీజ్ వరకు ఏదో ప్రమోషనల్ ఈవెంట్స్ ప్లాన్‌తో అభిమానులను ఫుల్ ఖుషీ చేయాలని తారక్ ఫిక్సయినట్టు అర్థమవుతోంది. ఈ చిత్రంతో బాలీవుడ్ భామ జాన్వీకపూర్ టాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది. దేవరలో బాలీవుడ్ స్టార్ యాక్టర్ సైఫ్ అలీఖాన్, ప్రకాశ్ రాజ్ కీలక పాత్రల్లో నటిస్తుండగా.. మలయాళ యాక్టర్ టామ్ ఛాకో, శ్రీకాంత్, మురళీ శర్మ, హిమజ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# తెలుగు మూవీతె కరీనా ఎంట్రీ ?



సినీ పరిశ్రమలో దాదాపు 25 ఏళ్లు పూర్తి చేసుకున్నారు నటి కరీనా కపూర్ .కెరీర్ ఆరంభం నుంచి బాలీవుడ్‌లోనే ఉన్న ఆమె ప్రస్తుతం దక్షిణాది సినిమాల్లోనూ నటించేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. ఈ క్రమంలోనే ఆమె ఓ భారీ ప్రాజెక్ట్ కోసం సంతకం చేసినట్లు వార్తలు వస్తున్నాయి. భారతీయ చిత్ర పరిశ్రమలో మునుపెన్నడూ లేనివిధంగా అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతోన్న ఓ ప్రతిష్ఠాత్మక మూవీలో కరీనాకపూర్ భాగమయ్యారంటూ బీటౌన్‌లో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈనేపథ్యంలోనే ప్రభాస్ 'స్పిరిట్' , మహేశ్ బాబు, రాజమౌళి ప్రాజెక్టులు తెరపైకి వచ్చాయి. ఆ రెండు చిత్రాల్లో ఒక దాని కోసం ఆమె సైన్ చేశారని టాక్. ప్రభాస్ హీరోగా సందీప్ రెడ్డి వంగా తెరకెక్కించనున్న భారీ ప్రాజెక్ట్ 'స్పిరిట్'. సుమారు రూ.500 కోట్ల భారీ బ్జడెట్‌తో యాక్షన్ డ్రామాగా సిద్ధం కానుంది. ప్రభాస్ తొలిసారి పోలీస్ పాత్రలో అలరించనున్నారు. ఈ ఏడాది చివరిలో ఈ సినిమా షూటింగ్ మొదలుపెట్టే అవకాశం ఉంది. 2026లో విడుదల కానుంది. ప్రస్తుతం దీని ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నట్లు సమాచారం. ఈ సినిమాలో హీరోయిన్‌గా కరీనాకపూర్ కనిపించనున్నారని.. విలన్‌గా ఆమె భర్త, నటుడు సైఫ్ అలీఖాన్ నటించనున్నారని నెట్టింట వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈమేరకు చర్చలు జరిగాయని సమాచారం. దీనిపై చిత్రబృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. మహేశ్‌బాబు కథానాయకుడిగా ఎస్.ఎస్.రాజమౌళి దర్శకత్వంలో ఓ యాక్షన్ అడ్వెంచర్ మూవీ పట్టాలెక్కనున్న సంగతి తెలిసిందే. భారీ బ్జడెట్‌తో ప్రతిష్ఠాత్మకంగా దీనిని సిద్ధం చేయనున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. త్వరలోనే ఇది సెట్స్ పైకి వెళ్లనుంది. 'గరుడ' అనే టైటిల్ ప్రచారంలో ఉంది. ఈ చిత్రంలో కరీనాకపూర్ నటించనున్నారని..
ఇప్పటికే చిత్రబృందం ఆమెను సంప్రదించినట్లు వార్తలు వస్తున్నాయి. రాజమౌళి సినిమా కావడంతో కరీనా కూడా వెంటనే ఓకే చెప్పారని టాక్. ఈ వార్తలపై నటి టీమ్ నుంచి ఏ విధమైన స్పందన రాలేదు.

# యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా మ్యాడ్




సంగీత్ శోభన్, నార్నే నితిన్, రామ్ నితిన్ లీడ్ రోల్స్‌లో నటించిన చిత్రం మ్యాడ్ యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ మూవీకి సీక్వెల్ మ్యాడ్ స్క్వేర్ వస్తుందని తెలిసిందే. మేకర్స్ ముందుగా ప్రకటించిన ప్రకారం ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఫస్ట్ లుక్‌లో సంగీత్ శోభన్, నార్నే నితిన్, రామ్ నితిన్ చొక్కా, లుంగీలో స్టైలిష్‌గా కనిపిస్తూ..బాయ్స్ మ్యాడ్ మ్యాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో తిరిగొస్తున్నట్టు ఫస్ట్ లుక్ చెప్పకనే చెబుతోంది. ఈ మూవీ ఫస్ట్ సింగిల్‌ను ఈనెల 20న విడుదల చేస్తున్నట్టు తెలియజేశారు. సీక్వెల్‌కు కూడా కల్యాణ్ శంకర్ దర్శకత్వం వహిస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఫస్ట్ పార్టులోశ్రీగౌరి ప్రియా రెడ్డి, అనంతికా సనిల్‌కుమార్, గోపికా ఉద్యన్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటించగా.. మరి సీక్వెల్‌లో ఎవరెవరు సందడి చేయబోతున్నారనేది ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది. ఈ చిత్రాన్ని నాగవంశీ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై హారికా సూర్యదేవర, సాయి సౌజన్య సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నాడు.